
రతిరహాస్యాలు

వాత్స్యాయన
కామసూత్రాలు

# రతి రహస్యం

శ్రీధర శ్రీరామకృష్ణ

**Like us on follow Face book / Mohan publications**
**google play android app / Mohan publications**
**www.granthanidhi.com /**
***www.mohanpublications.com***
***e-books at :- www.kinige.com***

**VAATSAYANA KAAMASOOTRALU**

Sridhara Sriramakrishna

First Edition : June 2008

Printed at : Sri Vinayaka Offset Printers

Price : Rs. **99-00**

# రతి రహస్యం

## ప్రథమ పరిచ్ఛేదము

**శ్లో॥ నత్వాగణపతిం కోక్కోక్కృతస్య రతి రహస్య**
**క్రియితే దర్శిత భావః కాంచీనాథేన దీపికా సుధయా!**
**అనంగేన బలాసంగా జ్జితా యేన జగత్త్రయీ**
**సచిత్ర చరితః కామః సర్వకామ ప్రదోస్తువః॥ 1**

తా॥ శరీరం లేకపోయినా నారీజనుల యొక్క సహకారంలో ముల్లోకాలనే జయించే విచిత్రమైన చరిత్ర కల మన్మథుడు ఈ కావ్యం చదివే పాఠకులకు సమస్త కామాలను ఈడేర్చుగాక!

**శ్లో॥ యేనాకారి ప్రసభమచిరాదర్ధనారీశ్వరత్వం**
**దగ్ధే నా పిత్రిపుర జయినో జ్యోతిషా చాక్షుషేణ**
**ఇంద్రోర్మిత్రం సజయతి ముదాం ధామ వామప్రచారో**
**దేవః శ్రీమాన్ భవర సభుజాం దైవతం చిత్త జన్మా॥ 2**

తా॥ మన్మథుడు త్రిపురాసులను జయించిన పరమశివుని మూడవ కంటి నుండి వచ్చిన అగ్నికి దగ్ధమయ్యాడు. అయినా వెనువెంటనే పరమ యోగీశ్వరుడైన పరమశివుని అర్ధనారీశ్వరుడిగా మార్చివేసినాడు. చంద్రుని మిత్రుడైన మన్మథుడు సంసార స్వర్గానికి అధి దేవత. ఆ కామదేవుడు ఆనందధాముడు వర్ధిల్లుచున్నాడు.

**శ్లో॥ పరిజన పదే భృంగ శ్రేణీపికాః పటువందినో**
**హిమకరసితచ్ఛత్రం మత్తద్విపోమల యానిలః**
**కృశతవ ధనుర్వల్లీ, లీలా కటాక్ష శరావతా**
**మనసిజ మహావీర స్యోచ్ఛర్జయం తిజగజ్జితః 3**

తా॥ మన్మథునికి తుమ్మెదల గుంపు పరిజనము, కోయిల చమత్కార భరితంగా మన్మథుడి యొక్క యశస్సును గానం చేస్తున్నది. చంద్రుడు ఆయన యొక్క శ్వేత ఛత్రము. మలయ పర్వతం నుండి వీచే గాలి

రూపమై ఉన్న ఏనుగు ఆయన వాహనము. స్త్రీలు ఆయన ధనువు. అతివల వాలు చూపులే మన్మథుని బాణముల పంక్తులు, మనస్సులో అంతర్గతంగా ఉద్భవించిన మరియు సంసార విజయానికి కారకములైన ఆయుధ సామగ్రి విలసిల్లుచున్నవి.

శ్లో॥ **కోక్కోకనామ్నా కవినోవృతోయం**
**శ్రీవైన్య దత్తస్య కుతూహవేన**
**లిలోక్యతామ్ కామకలాప ధీరాః**
**విలోక్యతామ్ కామకలాప ధీరాః**
**ప్రదీపకపోప వచసాంవిసంఘః** **4**

తా॥ ఈ గ్రంథాన్ని ధైన్యదత్తుడనే మహారాజు కోరికపై కొక్కోక నామకుడైన కవి రచించెను. ప్రదీప తుల్యమైన కామకళలో ధీరులగుటకు ప్రదీపతుల్యమైన నాక్కలతో శోభిల్లే ఈ గ్రంథాన్ని తిలోకించెదరుగాక!

శ్లో॥ **భూయోభూయోముని వరగవీరర్ధదుగ్ధ్వాని దుగ్ధ్వా**
**నిర్మధ్యార్థం ప్రాణి హిదధియా స్కోమ మాదాయసారః**
**స్వాదు పథ్యోలలిత రమణీయౌవనాభోగభోగ్యో**
**ముఖ్యోదేవై రపి బహుమతః సేవ్యతాం పంగి తేంద్రా॥** **5**

తా॥ ఈ రతి కళను తెలిసిన ముని శ్రేష్ఠులైనవారి వాక్కులను సముద్రాలను అనేకసార్లు మధించి, అతి సమాహిత చిత్తంతో ఆ సారాన్ని ఇందులో పొందుపరిచారు. కాబట్టి ఓ! శ్రేష్ఠ పండితులారా! ఈ లలిత రమణీయ మధుర యౌవనరతి సారాన్ని ప్రయోగంలోకి తెచ్చుకోండి. ఇది దేవతలలో కూడా గౌరవించే ఉత్తమోత్తమ విద్య.

శ్లో॥ **అస్యప్రయోజనమాహ**
**అసాధ్యాయాః సుఖంసిద్ధిః సిద్ధాయాశ్చాను రంజనమ్**
**రక్తా యాశ్చ రతిః సమ్యక్ కామశాస్త్ర ప్రయోజనమ్॥** **6**

తా॥ కామకేళికి సుముఖంగా లేని నారీమణిని రతి సుఖానికి సుముఖురాలిని చేయుటకు, రతికేళికి సుముఖత కల స్త్రీకి అనురాగం పెంపొందుటకు, అనురాగం పెరిగిన మగువకు రతి సుఖాన్ని పరిపూర్ణంగా సమకూర్చుటకు ఈ కామశాస్త్ర జ్ఞానం ఉపయోగిస్తుంది.


CHANDRA

**శ్లో॥ సంసారే పటలాంతతో యతర వేసారం యదేకంపరం**
**యస్యా యంచ సమగ్ర ఏవవిషయ గ్రామ ప్రపంచోమతః**
**తత్ సౌఖ్యం పరతత్వ వేదన మహానందోపమం**
**కోవా విందలి సూక్ష్మ మన్మథ కలావైచిత్ర్య మూఢోజనః 7**

తా॥ సున్నితమైన (సూక్ష్మమైన) కామశాస్త్ర కళాజ్ఞానం సంసారులకు అవసరం. అది లేని వారికి ఇంటిపైన పడిన వర్షపు నీరు, ఇంటి చూరు ద్వారా ఎలా వేగంగా లిప్త కాలంలో నేలపాలు అవుతాయో, అలాగే సంసారంలో మధురమైన సుఖాన్ని ఇచ్చే క్షణాలు చేజారిపోతాయని కవి భావం.

**శ్లో॥ మన్మథకలా జ్ఞానం వినాసౌఖ్యం లచ్ధుమ శక్యమ్ ఇతి దృఢయతి**
**జాతి-స్వభావ గుణ దేశజ ధర్మ చేష్టా**
**భావేంగి తేషు వికరోరతి తంత్ర మూఢః**
**లబ్ధ్వాపిహి స్థలతి యే వంనాంగనానాం॥ 8**

తా॥ కామకళా జ్ఞానంలేనివారికి ఐహిక సుఖం లభించదు. రతి తంత్ర జ్ఞాన శూన్యులకు స్త్రీలలో ఉన్న మృగి వంటి జాతులను, ఉత్తమాది స్వభావాలను, సంకోచాది గుణాలను, లాటవంటి దేశ స్త్రీల వ్యవహార జ్ఞానమును వసంతాది ఋతుధర్మాలను, గాంధర్వాది స్త్రీ చేష్టలు మరియు మూక నివేదనల వంటి సంకేతాల పరిజ్ఞానం ఉండదు. అంటువారికి స్త్రీ యొక్క పొందు లభించినా కోతికి కొబ్బరి లభించినా ప్రయోజనము లేనట్లుగా స్కాలిత్యమును పొందును.

**శ్లో॥ కింనారికేళఫల మాప్య కపిః కరోతి॥**
**యద్వాద్యాయన సూత్ర సంగాహ బహిర్భూతం కిమప్యాగమే**
**దృష్టం వాచ్యమిదం మయా మునిగిరాం శ్రద్ధామిసాధా రాణీ**
**భావవ్యం జిత మన్య భంగి కథితంత త్రాపి చౌదస్తితత్**
**మందానాముప యుజ్యతే తదపిహి హిస్పష్యాభిధ్ యాకృచిః 9**

తా॥ వాత్స్యాయన మహర్షి రచించిన 'కామసూత్రం' నుండి కొక్కోకునుజ అను పేరు గల నేను ఏమియును స్వీకరింపలేదు. ఆగమ కర్తలగు మరికొందరు మునులు ప్రవచించిన కామశాస్త్ర రచనలను ఆయా మునుల మాటలపైగల శ్రద్ధవలన నేను స్వీకరించితిని. ప్రాచీనులగు మునులు

ప్రవచించిన కామశాస్త్ర విషయములు అందులోని యథార్థములు సామాన్యులకు అర్థము కావు కావున ప్రాచీనులు చెప్పిన కామశాస్త్ర రహస్యములను అందరికి అర్థమగునట్లు సులభశైలిలో సుస్పష్టము చేయవలసిన అవసరమున్నది.

శ్లో॥ **పద్మినీం తదను చిత్రిణాం తతః**
**శంఖినీం తదను హస్తినీం విదుః**
**ఉత్తమా ప్రథమా భాషితాత దో**
**హేయతే యువతి పత్త రోత్తరమ్** **10**

తా॥ పద్మినీ, చిత్రిణీ, శంఖినీ, హస్తినీ నాలుగు విధముల నాయికలు కలరని పేర్కొనిరి. వారిలో పద్మినీ యువతి ఉత్తమ నాయిక యగును. పద్మిని కన్నను చిత్రిణీ యువతి తక్కువ నాయిక యగును. చిత్రిణీ యువతి కన్నను శంఖినీ తక్కువ నాయిక యగును. శంఖినీ యువతి కన్నను హస్తినీ తక్కువ నాయిక యగును.

శ్లో॥ **కమల యుముకమృద్వీం పుల్లరాజీవగంధః**
**సురతపయసి యస్యాః సౌరభం దివ్యమంగే**
**చకిత మృగ దృశాభ్ ప్రాంత రక్తౌచనేత్రే**
**స్తన యుగలమనర్ఘం శ్రీఫలశ్రీ విడంచి॥** **11**

తా॥ తామర మొగ్గవలె నునిమెత్తనైనది, రతిజలమందు వికసించిన తామర పువ్వు పరిమళము గలది, దేహమునందు దివ్య సువాసనలు గలది, భయపడిన లేడి చూపుల కన్నులు కలది, కనుకొనల యందు ఎఱుపు వన్నె కలది, మారేడు ఫలముల వంటి పరిపుష్టిగల పాలిండ్లు కలది పద్మినీ జాతి స్త్రీ.

శ్లో॥ **ద్విజగురు సురపూజాం శ్రద్ధ ధానా సదైవ**
**కువల యుదలకాంతిః కాపి చంపేయ గౌరీ**
**వికచకమల కోశాకార కామాతపత్రా॥** **12**

తా॥ మరియు పద్మినీ జాతి స్త్రీ నూగు పువ్వు వంటి నాసికను (ముక్కును) కలిగియుండును. ఎల్లవేళల బ్రాహ్మణుల, గురువుల, దేవతల పూజను శ్రద్ధతో చేయుచుండును. పద్మినీ జాతి స్త్రీల దేహము కవుల కాంతి కలిగినదై కళకళలాడుచు, చంపక పుష్పము వలె గౌర వర్ణము కలదిగా నుండును.

పద్మినీ జాతి స్త్రీల మర్మావయవము (యోని) వికసించిన కమల కోశమువలె ఆకారము కలదై యుండును.

**శ్లో॥ వ్రజతిమృదు సతాలం రాజ హంసీర తన్వా**
**త్రివలి వలిత మధ్యా హంస వాగీసువేషా**
**మృదుశుచి లగు భుంక్తే మానినీ గాధ లజ్జా**
**ధవలకుసుమ వాసోవల్లభా పద్మినీ స్యాత్ 13**

తా॥ సనసన్నని దేహముగల పద్మినీ జాతి స్త్రీ ఆడు రాజహంస వలె సలీలగా మెలమెల్లగా నడయాడుచుండును. పద్మినీ జాతి స్త్రీ కడుపుపైన త్రివళి (మూడు గీతలు మడతలు) కలిగి విలసిల్లుచుండును. హంసవలే ఆమె మధురముగా మాటలాడుచుండును. మంచి వేషధారణ చేయును. సున్నితమైన, పవిత్రమైన అల్పాహారమును భుజించును. పద్మినీ జాతి స్త్రీ మానవతియై యుండును. ఎక్కువగా సిగ్గును కలిగియుండును. తెల్లని పువ్వులను, తెల్లని వస్త్రములను అధికముగా వలచును. ఈ చక్కని లక్షణములుగల యువతి పద్మినీ జాతికి చెందినది.

చిత్రిణీ

**శ్లో॥ సుగతి రనతి దీర్ఘా నావిహ్రస్వా కృశాంగే**
**స్తన జఘున విశారాకాక జంఘోన్న తోష్ఠే**
**మదు సురబి రతాంబుః కంబు కంఠీ చకోర**
**స్వర వచన విభాగాం నృత్య గీతాది విజ్ఞా 14**

తా॥ చిత్రిణీ జాతి యువతి అందచందాల నడకలు గలిగినదై యుండును. మరీ పొడుగు, మరీ పొట్టి కానిదై యుండును. కృశాంగియై (సన్నని దేహము కలదై) యుండును. పెద్ద పెద్ద పాలిండ్లు కలిగినదై పెద్ద పెద్ద పిరుదులు కలిగినదై యుండును.

చిత్రిణీ జాతి స్త్రీ కాలి పిక్కలు కాకి వలె ఉండును. పెదవులు ఎత్తుగా ఉండును. చిత్రిణీ జాతి యువతి రతిజలము తేనె పరిమళము కలిగియుండును. ఆమె కంఠము శంఖము వలె ఉండును. ఆ కంఠముపై త్రివళి (ముడు గీతల మడతలు) ఉండును. చకోర పక్షి వలె ఆమె కంఠస్వరమును కలిగియుండును. నృత్యము, గీతము (ఆట-పాట) మొదలగు కళలలో ఆమె ఆరితేరినదై యుండును.



**శ్లో॥ మదన సదన మస్యా వర్తువో చ్ఛ్వాన మంత**
**ర్మృదు మదన జలాఢ్యం వోమభిర్నాతిసాం ద్రైః**
**ప్రకృతి చపలదృష్టిర్భాహ్యా సంభోగరక్తా**
**రసయతి మధురాల్పం చిత్రిణీ చిత్రరక్తా॥ 15**

తా॥ చిత్రిణీ జాతి యువతి యోని (మర్మావయవము) గుండ్రముగా ఉండి ఉబ్బియుండును (ఎత్తుగా ఉండును) యోనిలో రతి జలము కోమలమై నిండి యుండును. యోనిపై కేశములు పలుచగా ఉండును (తక్కువగా ఉండును). చిత్రిణీ జాతి స్త్రీ దృష్టి సహజముగా చంచలముగా ఉండును. కౌగిలింతలు, ముద్దులు మొదలగు బాహ్య రతి అంటే ఆమెకు ఇష్టం. మధురమై అల్పాహారమును ఆమె ఆస్వాదించును. చిత్రములు, వస్త్రములు పూమాలికలు మొదలగు అలంకార వస్తువుల యందు చిత్రిణీ జాతి యువతి అనురాగిణియై యుండును.

శంఖినీ

**శ్లో॥ తనుర తనురపిస్యాద్ దీరఘ దేహాంస్రిమధ్యా**
**హ్యరుణ కుసుమవాసః కాంక్షిణీ కోపశీలా**
**అని భృతశిర మంగం దీర్ఘనిమ్నం వహంతా**
**స్మరగృహమతి వోమం క్షారగంధిస్మరాంబు॥ 16**

తా॥ శంఖినీ జాతి స్త్రీ శరీరము భారీగా గానీ, సన్నగా కానీ ఉండును. పొడవైన శరీరము, పొడవైన నడుము గలది పొడవైన కాళ్ళు కలిగి ఉండును. ఎఱ్ఱని పూలు, వస్త్రములు దాల్చుటలో ఆసక్తి కలిగి ఉంటుంది. క్రోధ స్వభావము కలిగి ఉండును. ఈ జాతి స్త్రీల శరీరంపై నరములు పైకి తేలి ఉంటాయి. నడిచే సమయంలో శరీరాన్ని విరుచుకొని (నిగడదీస్తూ), వొంగి నడక సారిస్తుంది. ఈ శంఖినీ జాతి మర్మావయవంపై (యోనిపై) రోమములు అధికంగా ఉంటాయి. మదన జలము ఉప్పు వాసన కలిగి యుండును.

**శ్లో॥ సృజతి బహునఖాంకం సంప్రయోగే లఘీయః**
**స్మర సతిల పృషత్కాకించి దుత్తప్తగాత్రీ**
**నలగనబహు బోక్త్రీ ప్రాయశః పిత్తలాస్యాత్**

**పిశు నములిన చిత్తా శంఖినీ రాసభోక్తిః 17**

తా॥ రతికేళిలో శంఖిణీ జాతి స్త్రీ గోరు గిచ్చులును, పంటిగాట్లను ఎక్కువగా చేయును. రతిలో తక్కువగా పాల్గొనును. సంభోగ సమయంలో యోని నుండి మదన జలం బిందువులు బిందువులుగా వెదజల్లబడును. శరీరము కొంత వేడెక్కి ఉండును. కొద్దిగానూ, అధికముగానూ తినదు. సాధారణముగా పిత్త ప్రకృతిలో ఉండును. పిశునముగాను, మలినముగాను ఉండు మనసు కలిగినది. గాడిద వలె కఠోరముగా మాట్లాడునదై శంఖినీ జాతి స్త్రీ ఉండును.

శ్లో॥ **హస్తినీ లక్షణాలు**

**అలత్విగతి రుచ్చైః స్థూల వక్రాంగుతాకం**
**వహతి చరణ యుగ్మం కంధరాం హ్రస్వపీనామ్**
**కపిల కచ కలాపా క్రూర చేష్టాతిపీనా**
**ద్విరదమద విగాంధిః స్వాంగకీ నంగ కీచా॥ 18**

తా॥ హస్తినీ జాతి స్త్రీ నడక అందముగా ఉండదు. ఆమె పాదములు ఎత్తుగాను, లావుగాను, వంకరగాను ఉన్న వేళ్ళను కలిగి యుండును. కురచగాను, లావుగాను ఆమె మెడను కలిగి ఉండును. ఆమె తల వెంట్రుకలు రాగి వర్ణములో ఉండును. క్రూర చేష్టలు కలిగిన ఆమె ఎక్కువ లావుగా శరీరమందును, యోనియందును ఏనుగు మద జలము వంటి వాసన కలిగి ఉండును.

శ్లో॥ **ద్విగుణకటకఫాయా ప్రాయభుగ్ వీతలజ్జా**
**లలదతి వపువోష్ఠీ దుఃఖసాధాద్య ప్రయోగే**
**బహిరపి బహురోమాత్యం తమంతర్విశాలం**
**వహంతి జగన రంధ్ర హస్తినీ గద్గదోక్తిః 19**

తా॥ హస్తినీ జాతి స్త్రీ కారము, చేదు పదార్థములు రెండింతలుగా భుజించును. సిగ్గును వదిలి ఉండును (నిర్లజ్జమై ఉండును). (బండ) పెద్ద పెద్ద పెదవులు కలిగి ఉండును. సంభోగమునకు కష్టముగా వశమగును. శరీరమందు ఎక్కువ వెంట్రుకలు కలిగి ఉండును. అతి విశాలమైన యోనిని కలిగి ఉండును. హస్తినీ జాతి గద్గదమైన కంఠస్వరాన్ని కలిగి ఉండును.

**శ్లో॥ నయన యుగశరర్తుం బ్రధ్న దిగ్నాగసంఖ్యా**
**స్థితతయ ఇహరతే స్యుః ప్రీతయే చిత్రిణీనామ్**
**గ్రహతిథి భువనాఖ్య ద్వీపయుక్తాః కరిణ్యా**
**స్తదితరతిథయః స్యుఃశంఖినీనాంచతస్రః॥ 20**

తా॥ చిత్రిణీ జాతి స్త్రీ ద్వితీయ, చతుర్థి, పంచమి, షష్ఠి, అష్టమి, దశమి, మరియు ద్వాదశి తిధులలో రతికి ప్రీతిని కలిగించును, తృప్తి కలిగించును.

హస్తినీ జాతి స్త్రీ, సప్తమి, నవమి, చతుర్దశి మరియు పంచదశి (పూర్ణిమ లేదా అమావాస్య) తిధులలో సంభోగములలో తృప్తి పొందును. ఈ ప్రకారమునకు భిన్నమైన పాడ్యమి తృతీయ, ఏకాదశి, త్రయోదశిలలో శంఖినీ ప్రేమతోను ఆతృతను కలిగి ఉండును. ఈ తిధులలో ఆమె రతిలో తృప్తిని పొందును.

**శ్లో॥ పంకజాసన లయేన పద్మినీం**
**వేణుదారితపదేన శంఖినీం**
**స్కంధ పాద యుగవేన హస్తినీం**
**నాగరేణు రమయంతి చిత్రిణీమ్॥ 21**

తా॥ పద్మినీ జాతి స్త్రీని పంకజాసనము ద్వారా, శంఖిణీ జాతి స్త్రీని వేణుదారిత ఆసనం ద్వారాను, చతుర రసజ్ఞులు హస్తిని స్కంద పాదము గల ఆసనం ద్వారాను చిత్రిణీ జాతి స్త్రీని సామాన్య ఆసనం ద్వారాను రతి జ్ఞానము కలవారు సంభోగించెదరు.

**శ్లో॥ వ్రజతిరతి సుఖార్థం చిత్రిణీ మగ్రయామే**
**భజతి దిన రజన్యోర్హస్తినీంచ ద్వితీయే**
**గమయతి చతృతాయే శంఖినీం అర్ద్రభావం**
**రమయతి రమణీయం పద్మినీం తుర్యయామే॥ 22**

తా॥ చిత్రిణీ జాతి స్త్రీని రతి సుఖము కొరకు రాత్రివేళ తొలి జాము వేళలోను, రెండవజామున హస్తినీ జాతి స్త్రీ ఉపక్రమించెదరు. మూడవ యామంలో శంఖిణీజాతి స్త్రీ రతి భావనలను కలిగి ఉండును. నాలుగవ జామున పద్మినీ జాతి స్త్రీ రతికై ఉద్యమించును.

**శ్లో॥ మోచా కందరసేన జాతి ఫలకం మేర్యాద్ వశాచ్చిత్రిణీం**
**పక్షౌ మాక్షిక సంయతౌ చకరణీం పార్వతఖ్రామరౌ**



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ratirahasyalu**

* * *